ప్రజాశక్తి

గురువారం 27 జూన్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మోటారుసైకిళ్ల చోరీ ముఠా అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు :విలాసవంతమైన జీవనానికి అలవాటు పడి, చెడు అలవాట్లకు బానిసలై ,అవసరలకు సులువుగా నగదు సంపాదించాలన్న ఆలోచనతో మోటారు సైకిళ్లు చోరీ చేసి పోలీసు కళ్లు గప్పి తిరుగుతున్న పి.భానుప్రకాష్, జి.గోప్స్, జి.హనుమాన్ అను ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే సమయం వారి నుంచి 21 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి కె.ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోటారు సైకిళ్ల చోరీలను నియంత్రించాలన్న సంకల్పంతో క్రైం విభాగం అడిషినల్ ఎస్పి ఏవిఆర్‌పిబి ప్రసాద్ సూచనల మేరకు సిసిఎస్ డిఎస్పి పి.రామకృష్ణ, కావలి డిఎస్పి ఎం.వెంకటరమణ పర్యవేక్షణలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు ప్రారంభించామన్నారు. నిందితులను పోలీసు అదుపులోకి తీసుకొనేందుకు ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందికి ఎస్పి రివార్డులు అందజేశారు.

పట్టుబడిన బైక్‌లు

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌కు సన్నాహాలు..!

- 3.19లక్షలు రూ.218 కోట్లు
- సచివాలయ సిబ్బందితో పంపిణీ
- మూడు నెలల అలవెన్స్‌తో కలిపి ఇంటికి
- వలంటీర్ల పనితీరు ప్రశ్నార్ధకం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీకి సన్నాహాలు చేస్తుంది. నూతన ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో భాగంగా పెరిగిన దానిని మూడు నెలలతో కలిపి ఒకటో తేదీ ఇంటింటికి వెళ్లి ఇవ్వడానికి ఆర్‌డిడిఎ అధికారులు ఏర్పాట్లు చేస్తు న్నారు. జిల్లా వ్యాపితంగా 3,19,961 మంది పింఛన్ దారులకు రూ.218 కోట్లు 78 లక్షలు జూలై1న పంపిణీ చేయనున్నారు. ఇప్పటి వరకు వలంటీర్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తుండగా, ఇప్పుడు సచివాలయ సిబ్బంది ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రతి నెలా పింఛన్ రూ.95 కోట్లు ఇస్తుండగా, ఇప్పుడు అది రూ.218 కోట్లకు పెరి గింది. ఆగష్టు నుంచి రూ.125 కోట్లు ప్రతినెలా ఇవ్వ నున్నారు. గతం కంటే ప్రతినెల రూ.35 కోట్లు అదనంగా ఖర్చు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ నూతన ఎన్‌టిఆర్ పింఛన్ పథకం జూలై 1 ప్రారంభం కానుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి నేతలు పింఛన్‌ను భారీగా పెంచుతామని ప్రకటించారు. మూడు నెలల అలవెన్స్ కలిపి అందజేస్తామని చెప్పారు. కూటమి ఘన విజయం సాధించడంతో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ఇవ్వడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం డిఆర్‌డిఎ అధికారులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా 3,19,961 మంది పింఛన్‌దారులున్నారు. ఇందులో వృద్ధులు 1,73,064 మంది, వితంతువులు 74,547, వికలాంగులు 33,489, ఒంటరి మహిళలు 11,133, మత్స్యకారులు 5,023 చేనేత 3,246, డప్పు కళాకారులు 3,512, సైనిక్ వెల్ఫేర్ పింఛన్, కళాకారులు, సాంప్రదాయ కళాకారులు వీరందరికి గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు అందజేశారు. ప్రస్తుతం దీనిని రూ.4వేలకు పెంచారు. ఏప్రిల్, మే, జూన్‌లకు సంబంధించి మరో మూడు వేలు కలిపి జూన్ 1న రూ.7 వేలు పంపిణీ చేయనున్నారు. వీరితోపాటు వికలాంగులు, లెప్రస్సీ వారికి గతంలో రూ.3 వేలు ఇస్తుం డగా దానిని ప్రస్తుతం రూ.6 వేలకు పెంచారు. పెరిగిన మూడు వేలకు మూడు నెలలకు రూ. 9వేలు, రూ. 6 వేలు మొత్తం రూ.15 వేలు ఇస్తారు. అనారోగ్యంతో కుర్చీకే పరిమితమైన వారికి, ప్రమాదం దెబ్బతిని మంచంపట్టిన వారికి గతంలో రూ.5 వేలు ఇస్తుండగా, దానిని రూ.15 వేలకు పెంచారు. ప్రస్తుతం ఇచ్చే రూ.15వేలతో కలిపి, మరో రూ.30 వేలు మొత్తం రూ. 45 వేలు అందజేస్తారు. కిడ్నీ, లివర్, గుండె మార్పిడితో పాటు మరో మూడు రకాల వ్యాధి గ్రస్తులకు గతంలో రూ.5 వేలు ఇస్తుండగా, దానిని రూ.10 వేలకు పెంచారు. ప్రస్తుతం ఇచ్చే రూ.10 వేలు, అలవెన్స్ రూ.15 వేలు కలిపి రూ.25 వేలు అందజేస్తారు. డయాలసిస్, ప్రభుత్వ, ప్రయివేటు చోట చేయించుకునే వారికి, తలసీమల రోగులకు గతంలో రూ.10 వేలు ఇస్తుండగా దానిని అలాగే కొనసాగిస్తున్నారు. జూలై ఒకటి రూ.218 కోట్లు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇదే క్రమంలో గతంలో వలంటీర్లు ఈ పనిచేస్తుండగా వారి పని ప్రశ్నార్ధకమైంది. రాజీనామా చేసిన వారిని, ప్రస్తుతం ఉన్న వారికి సంబంధించి ఎలాంటి నిర్ణయమూ ప్రకటించలేదు.

పింఛన్ అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

వస	ఎవరికి	పాతది	కొత్త పింఛన్
1.	వృద్ధులు, విడోస్, ఇతరులు	3,000	4,000
1.	వికలాంగులు, లెప్రస్సీ	3,000	6,000
3.	ప్రమాదంలో మంచంపై ఉంటే	5,000	15,000
4.	కిడ్నీ, లివర్, గుండె మార్పిడితోఇతరులు	5,000	10,000
5.	డయాలసిస్, ఇతరులు	10,000	--

ప్రతి నెలా రూ.35 కోటు అదనపు పింఛన్...!

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్ వల్ల ప్రస్తుతం ఇస్తున్న రూ.95 కోట్లు అనదంగా మరో రూ.35 కోట్లు పెరగనుంది.జూలైలో మాత్రం అలవెన్స్ సుమారు రూ.83 కోట్లు కింద అందజేయనున్నారు. జూలై లో మాత్రమే రూ.218 కోట్లు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక పై ప్రతినెలా రూ.135 కోట్లు పింఛన్ దారులకు అందజేస్తారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా ఇంటింటికి వెళ్లి ఇస్తామని అధికారులు డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు. ఎవరూ సచివాలయ వద్దకు రావాల్సిన అవసరం లేదని తెలిపారు.

భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ద్వారా పేదవారికి అన్నం పెట్టాలి అనే మంచి ఉద్దేశంతో బాబు ఈర్ల యాసచంద్ర బుధవారం పుట్టినరోజు సందర్భం గా పేద వారికి భోజన పాకెట్స్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి గుర్తించి పుట్టినరోజు నాడు సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అన్నారు.ఫౌండేషన్ సభ్యులు అందరు ఈర్ల యాసచంద్ర కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న వయసు నుండే పేదవారికి సహాయం అందించాలి అనే మంచి మనసుతో పిల్లలకు నేర్పుతున్న తల్లి తండ్రులకు ధన్యవాదాలు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్, పాల్గొన్నారు.

ఉద్యోగులకు అన్ని విధాల అండగా ఉంటాం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలోని ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని సంతపేటలో గల క్యాంపు కార్యాలయంలో ఏపి జేఏసీ జిల్లాశాఖ ఉద్యోగుల సంఘం నేతలు మంత్రిని మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఏర్పడిందని, ప్రభుత్వానికి ఉద్యోగులందరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకుసాగు తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏపి జేఏసీ జిల్లాశాఖ నాయకులు అల్లంపాటి పెంచలరెడ్డి, మురళీ, డానియేల్, వై చెంచురామయ్య, శ్రీనివాసులు, మునీంద్ర, శేషయ్య, సతీష్, శివ, కె.చిరంజీవీ, శరత్‌బాబు, బాబూరావు పలువురు ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ

మాట్లాడుతున్న మంత్రి నాం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

కులమతాలకతీతంగా నిర్వహించేది, మతసామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ అని రాష్ట్ర మంత్రులు ఆనం రామనా రాయ ణరెడ్డి, పొంగూరు నారాయణలు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని బారాషాహీద్ దర్గాలో రొట్టెల పండగ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దేశమంతా నెల్లూరు వైపు చూసేలా రొట్టెల పండుగను నిర్వహించాలన్నారు. దేశ విదేశాల నుంచి ఈ రొట్టెల పండుగకు బారాషాహీద్ దర్గాకు భక్తులు విచ్చేస్తారని, అటువంటి సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు రొట్టెల పండుగ నిర్వహణకు అధికారులు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. అంతే కాకుండా రొట్టెల పండుగ సందర్భంగా జిల్లాకు దేశ విదేశాల నుంచి విచ్చేసిన భక్తులు ప్రముఖ దర్గాలు, మసీదులు సందర్శిస్తారని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న అన్ని దర్గాలు, మసీదుల వద్ద అధికార యంత్రాంగం పారిశుధ్యం, తాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీసు , వైద్యం, కార్పోరేషన్, మున్సిపల్ శాఖ, అనుబంధ శాఖలకు చెందిన అధికారులందరూ విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా పనిచేసి రొట్టెల పండుగ ప్రతిష్టను పెంపొందించేలా వ్యవహరించాలన్నారు. అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ రొట్టెల పండుగకు సుమారుగా 400 ఏళ్ళ ఘన చరిత్ర కలిగి ఉందన్నారు. రొట్టెల పండుగ సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం , తాగునీరు, వాహన పార్కింగ్, నిరంతరం విద్యుత్తు సరఫరా, అందుబాటులో వైద్యసేవలు, పోలీసు బంధోబస్తు, అగ్నిప్రమాదాలను నియంత్రిం చేందుకు అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బారాషాహిద్ దర్గా ఒక ఆద్యాత్మిక ప్రదేశమన్నారు. దర్గా పరిసరాల్లో ఎటువంటి రాజకీయ ప్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, ఎవరైనా ఏర్పాటు చేస్తే కార్పోరేషన్ అధికారులు వెంటనే తొలగించాలని సూచించారు. అధికారులు ఈద్గా కమిటీ సూచనలు పరిగణలోకి తీసుకోని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్పి కె.ఆరీఫ్ హాఫీజ్ మాట్లాడుతూ మంత్రులు సూచన మేరకు బారాషాహిద్ దర్గాకు భక్తులు వచ్చే నాలుగు వైపులా పోలీసు చెక్ పోస్టులు పెట్టీ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేస్తామన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు కి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రమాదాలు నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బారాషాహిద్ దర్గా ప్రాంతంలో రొట్టెలు పట్టుకొనేందుకు, వదిలిపెట్టే సమయంలో ఎటువంటి ఘటనలకు చోటు లేకుండా నియంత్రించేందుకు సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు, దర్గా కమిటీ సభ్యులు, కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

ప్రజాశక్తి-కందుకూరు

విద్యార్థులు బాగా చదువుకోవాలని, అప్పుడే వారికి ఉజ్వల భవిషత్తు ఉంటుందని కందుకూరు ఉప విద్యాశాధికారి ఎంవివి ప్రసాదరావు, ఎంఇఒ కె సుబ్బారెడ్డి అన్నారు. 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బుధవారం కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి పోస్టాఫీసు కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివైఇఒ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధ్యాయులు, పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. ఎంఇఒ కె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు చదువు విశిష్టతను వివరించి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహ మూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు రమణయ్య, విప్రనారాయణ, ప్రసాదరావు, చిత్తూరు వెంకటేశ్వర్లు, సుధాకర్ రావు, వెంకటరెడ్డి, పీడీలు శ్రీనివాసరావు, నరసింహం, సీఅర్ఎంటి ఎం.వి రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిలారి మృతి అత్యంత బాధాకరం

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయడు ఆకస్మిక మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆ పార్టీ మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం తీవ్రమైన గుండెపోటుకు గురై ఆయన స్వగృహంలో కన్ను మూశారు. ఈ సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు హుటాహుటిన తమ అభిమాన నాయకుడి ఇంటికి చేరుకున్నారు. కిలారి ఆకస్మిక మరణం వార్త తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యా సంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మరి కొంత మంది పార్టీ నేతలు వెంకటస్వామినాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కిలారి వెంకటస్వామినాయుడు అకాల మరణం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పార్టీలో సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పని చేసిన కిలారి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, అజయ్‌కుమార్, కిలారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

భౌతిక కాయాన్ని సందర్శించిన మంత్రి నారాయణ, త దితరులు

వియల్. డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

అనారోగ్యానికి గురైన వారు ఏ వ్యాధితో బాధపడుతున్నారో, ఆ వ్యాధి తీవ్రత ఏ స్థాయిలో ఉందో నిర్ధారణ చేసుకోవాలంటే వైద్య పరీక్షలు ఎంతో అవసరమని రిచ్ వైద్యశాల అధినేత డాక్టరు టి.రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం రిచ్ వైద్యశాల సమీపంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఈ వియల్. డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన నమ్మశక్యమైన వైద్య పరీక్షలు అందించాలనే ముఖ్యోద్దేశంతో ఈ సెంటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. రక్త పరీక్షలకు ఒక చోటుకి, డిజిటల్ ఎక్స్‌రే కోసం ఒక చోటుకు, సి.టి. స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లకు వేర్వేరు చోట్లకు వెళ్లే అవసరం లేకుండా ఈ సెంటర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. దీనివల్ల రోగిని అనేకచోట్ల తిప్పే అవకాశం తగ్గడం వలన రోగికి సమయం, శ్రమ రెండూ ఆదా అవుతాయన్నారు. దీనివల్ల రోగికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్యపరీక్షలు ఒకేచోట లభ్యమవుతాయన్నారు. ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన వియల్. డయాగ్నోస్టిక్ వారు మంచి

మాట్లాడుతున్న డాక్టరు టి.రవికుమార్

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో..జిల్లాకు రెండో స్థానం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

మేలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో నెల్లూరు జిల్లా 55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాదికారి డాక్టర్. ఏ.శ్రీనివాసులు తెలియజేశారు. జనరల్ విభాగంలో 6910 మంది పరీక్షలు వ్రాయగా 3786 మంది ఉత్తీర్ణులై 55 శాతం ఫలితాలతో నెల్లూరు జిల్లా 2 వ స్థానాన్ని,వొకేషనల్ విభాగంలో 317 మందికి గాను 211 మంది ఉత్తీర్ణులై 67 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 3 వ స్థానాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ కళాశాలల విభాగంలో 16, ప్రైవేట్ విభాగంలో 02 జూనియర్ కళాశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయని,సంక్షేమ గురుకుల కళాశాలలు 95 శాతం, ఎయిడెడ్ కళాశాలలు 79 శాతం, కస్తూరిబా కళాశాలలు 79 శాతం ఫలితాలు,హైస్కూల్ ప్లస్ జూనియర్ కళాశాలలు 69 శాతం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 60 శాతం, మోడల్ స్కూల్ కళాశాలలు 54 శాతం , ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కళాశాలలు 53 శాతం పలితాలు సాధించాయన్నారు.ఈ యేడు ఆన్ లైన్ విధానంలో నిర్వహించిన వాల్యుయేషన్ ప్రక్రియలో పాల్గొన్న లెక్చరర్లకు, సహకరించిన ప్రిన్సిపాల్స్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాల్ట్ కమిషనర్ వైఖరి సరికాదు

ప్రజాశక్తి-ముత్తుకూరు

సాల్ట్ కమిషనర్ రాక కోసం మండలంలోని గోపాలపురం సాల్ట్ కార్యాలయం వద్ద ఎదురుచూస్తున్న ఉప్పు రైతులను, కార్మికులను కలవకుండానే తన పర్యటన ముగించుకుని వెళ్లిన సాల్ట్ కమిషనర్ వైఖరి సరికాదని సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య తెలిపారు. వందలాది మంది ఉప్పు పంట పండిస్తున్న రైతులు, దానిపై ఆధారపడ్డ కార్మికులు పంటలు పండక కనీసం నష్టపరిహారం చెల్లించక 15 ఏళ్లకు పైగా ఎదురుచూపులు చూస్తుంటే ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి కదలిక లేకపోవడం దుర్మార్గమన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం మూలాన దుమ్ము ధూళి కాలుష్యం వలన ఉప్పునకు గిరాకీ లేక నాణ్యత కొరవై మంచి పొలాలను బీడుగా పెట్టుకోవాల్సిన పరిస్థితి రైతులకు దాపురించిందన్నారు. ప్రభుత్వం వైపు నుంచి నష్టపరిహారం చెల్లిస్తామని హామీలు మాత్రం ఘనంగా ఉన్నా నేటికీ పరిష్కారం కావడం లేదన్నారు. దీనికి కారణం కారు చౌకగా భూములను కాజేయాలని అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం వైఖరి కారణమని రైతులు భావిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఉప్పు రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని సాల్ట్ కమిషనర్‌ను కోరారు.

మంత్రిని కలిసిన ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు: సచివాలయంలో గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రని .తెలుగు దేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం



పుష్పగుచ్చం అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

మంత్రి'స్వామి'ని కలిసిన ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గ్రామ వలంటీర్లు, సచివాలయాల శాఖ మంత్రిగా సచివాలయంలో బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

నగదు అందజేస్తున్న లారీ ఓనర్స్

చిన్నారి వైద్య ఖర్చులకు రూ.31వేలు సాయం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణం పోతురాజు మిట్టకు చెందిన చిన్నారి షేక్ ఆర్మన్ లివర్ ఇన్ఫెక్షన్‌కు గురై విజయవాడ రెయిన్ బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మానవతతో ఆలోచించిన స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంచర్ల మాధవరావు, సెక్రటరీ గోపి, ట్రెజరర్ బి. ప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారి ఆర్మన్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ31వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సహాయం చేసినది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ వారికి ఆర్మాన్ తల్లి,దండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.

మూగజీవాలకు టీకాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని గరుగుపాలెం మూగజీవాలకు గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా పశువైద్యాధికారులు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ మాట్లాడుతూ పశుపోషకులు పశువులకు గుండె జబ్బులు రాకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని తెలిపారు అంతేకాకుండా గుండె జబ్బులు వస్తే పశువులు మృత్యువాత పడి తీవ్రంగా నష్టపోతారని సూచించారు. ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బ్యాంకులు అందించే సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంకు మేనేజర్ ఎం.శివ కుమార్ సూచించారు. బుధవారం లింకింగ్ యూత్ విత్ ఒకేషనల్ స్కిల్స్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. నోకియా సేవ్ ది చిల్డ్రన్ సంస్థ ఆర్థిక సహకారం తో బాలరక్ష భారత్‌లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందే సేవల గురించి ఖాతా దారులు అవగాహన కలిగి వుండాలని తెలిపారు. వెలు గు సీసీ రవీంద్ర గపొదుపు మహిళలకు అందించే ఈ స దుపాయాలు పథకాలు గురించి అవగాహన కల్పించారు. ఆర్ఎస్ఈటిఐ నుంచి అందించే వివిధ ఒకేషనల్ స్కిల్ శిక్షణ గురించి తెలియపరిచారు. వెల్ఫేర్ ప్రసన్న లక్ష్మి (వెంకన్నపాలెం) అందించే సేవలు గురించి తెలియ జేయడం జరిగింది. ఆర్‌బిఐ నుండి విచ్చేసిన ప్రశాంతి సైబర్ నేరాల గురించి, సామాజిక భద్రత కార్యక్ర మాలు గురించి తెలియజేశారు. సేవ్ ది చి ల్డ్రన్ నుంచి విచ్చేసిన సూపర్‌వైజర్ రమణయ్యతో ఒకే షనల్ ట్రైనింగ్ గురించి, అవి పొందిన తరువాత అవకాశాల గురించి తెలియపరిచారు.కార్యక్రమంలో సేవ్ ది చిల్డ్రన్ సిఎఫ్ పద్మావతి, సిఎఐ సునీత, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సిఐటీయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు కోరారు. మండలంలోని నరుకూరు సెంటర్లోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో బుధవారం సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ మండల కార్యదర్శి మారుబోయిన రాజా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేట్ వ్యక్తులకు అప్పాజెప్పాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గత నాలుగు సంవత్సరాలనుండి సిఐటియు పోరాడుతోందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు, సమగ్ర శిక్షా అభియాన్ కార్మికులు సమ్మె, పోరాటాలను సీఐటీయు ముందుండి నడిపించి విజయాలను సాధించిందని తెలిపారు. ఆగస్టు 5,6 తేదీలలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆశ వర్కర్స్ విజయమ్మ, హేమ, జయమ్మ, సుశీలమ్మ, మమత, డి. రమణమ్మ, కె శారదమ్మ, నాశిన పరశురామయ్య ఏ. గోపి, రఘు, అన్నం పుట్టయ్య పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని టీడీపీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని వరిగొండ స చివాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులు ప్రజలకు పారదర్శకంగా సత్వర సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూపరంగా పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూకు సంబంధించిన అన్ని వ్యవహారాలు ఆన్‌లైన్ విధానంతో జరుగుతున్నాయని తెలిపారు. దీనికిముందు వివిధ శాఖల అధికారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్పూరపు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ హరి రెడ్డి, ఏపూరు కృష్ణ, జానకి రామయ్య, దీక్షితులు అమరేంద్ర, బొడ్డు ప్రసాద్, కిషోర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల బరి తెగింపు

ప్రజాశక్తి-వెంకటాచలం: మండలంలోని ఎగువమిట్ట గ్రామంలో వైసీపీ నేతలు బరితెగించారు. ప్రభుత్వ భూమితోపాటు రోడ్డు మార్జిన్‌ని సైతం ఆక్రమించి ఫెన్సింగ్ వేసే ప్రయత్నం చేశారు. బుధవారం సాయంత్రం ఎగువమిట్ట గ్రామానికి వచ్చిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి విషయాన్ని గ్రామస్తులు తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఫిర్యాదుతో ఆక్రమిత భూమిని సోమిరెడ్డి గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. వెంటనే ఆక్రమణ తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను సోమిరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెడికల్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

CH. ABHIRAM

SK. AFRIN TABASSU

ప్రజాశక్తి-కందుకూరు : బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ భాగంలో 470కి 466 మార్కులతో సిహెచ్.అభిరామ్ స్టేట్ ర్యాంకు తో పాటు టౌన్ టాప్ మార్క్ సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగం 440 కి 432 మార్కులతో ఆఫ్రిన్ తబసుమ్ స్టేట్ ర్యాంకు సాధించింది.అంతేకాక ఎంపిసి లో 460కుపైగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు సాధించారు. బైపిసి లో 420కు పైగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్న విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

'వైసిపి' పతనం ఖాయం

మాట్లాడుతున్న చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీ బంగాళాఖాతంలో కలిసేలా తీర్పు ఇచ్చారని ఇక ఆ పార్టీకి పుట్టగతులు ఉండబోవని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ విమర్శించారు. స్థానిక ఆయన నివాసంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వానికి జగన్మోహన్ రెడ్డికి దిమ్మదిరిగే తీర్పునిచ్చారని నెల్లూరు జిల్లాలో ఆ పార్టీని పెన్నా నదిలో ప్రజలు విసిరేశారని అనుకున్నామని కానీ రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపారన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు అపార నమ్మకం విశ్వాసంతో రాష్ట్రానికి దశదిశ చంద్రబాబుతోనే సాధ్యమని 163 సీట్లు ఎవరు ఊహించని ప్రతిష్టాత్మకమైన తీర్పునిచ్చారన్నారు. ఎప్పటికీ వైసిపి నాయకులు మేలుకోకుండా తామే అధికారంలో ఉన్నట్లు ప్రెస్మీట్లు పెట్టి పోలీసులు వన్ సైడ్ చేస్తు తప్పుడు కేసులు బనాయిస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టడం అక్రమ కేసులు బనాయించడం జరగదన్నారు. ఐదు సంవత్సరాలు కార్యకర్తలను వేధించిన ఘనత వారికే దక్కిందన్నారు. చట్టం ప్రకారం చర్యలు తప్పవని తప్పు చేసిన వారికి శిక్ష అనుభవించడం తప్పదన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది ఒక్క నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వంలోని సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలు కూడా చరిత్రాత్మక తీర్పునిచ్చారని ఎవరు ఊహించని విజయాన్ని యువ నాయకులు కాకర్ల సురేష్కు ఇచ్చి 40వేల మెజారిటీ కట్టబెట్టారని గుణపాఠం చెప్పారన్నారు. నియోజకవర్గ ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ఉత్సాహవంతుడు యువకుడు స్నేహశీలి నియోజకవర్గ ప్రజలు ఘన విజయం అప్పడం సంతోషదాయకమన్నారు. ఉదయగిరి వెనుకబడిన మెట్టప్రాంత అభివృద్ధి సంక్షేమం రెండు ఎంఎల్ఏ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సాధ్యమవుతుందన్నారు. అంచలంచెలుగా ఎటువంటి అవినీతికి తావు లేకుండా వెనుకబడిన మెట్టప్రాంతమైన నియోజకవర్గాన్ని తాగు, సాగునీరు సమస్య రోడ్లు టూరిజం అన్ని విధాల అభివృద్ధి ఎంఎల్ఏ ఎంపి సారథ్యంలో జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని లేకపోతే వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండబోవు అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతలపోయిన బయన్న, మహిళా నాయకురాలు అరుణమ్మ, మహబూబ్ బాషా, మండల నాయకులు పాల్గొన్నారు.

రూ.10వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో, కావలి పట్టణం శ్రీ మేధ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్.సుహానకు కావలి పట్టణం నివాసిస్తూ, ప్రస్తుతం బెంగుళూరులో నివాసం ఉంటున్న సంయుక్త సేవాసంస్థ సభ్యులు తన్నీరు రవికుమార్ సహకారంతో బుధవారం రూ.10వేలను కాలేజీ కరస్పాండెంట్ బి.జానకి రామ్, ప్రిన్సిపల్ లోకేష్ గార్లకు సంస్థ సభ్యులు బుర్రా.రఘు కుమార్ రెడ్డి, ఎమ్.ఏ.వన్ ప్రసాదరావులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, శ్రీ మేధ వైస్ ప్రిన్సిపాల్ జానీ భాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో 'బడికి పోతా..'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నెల్లూరు విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల విద్యాశాఖ సారథ్యంలో బుధవారం ఆత్మకూరు మండలంలోని మేదర వీధి, వెంచల గుంట, గిరిజన కాలనీ, కరటంపాడు గిరిజన కాలనీ, బేక్ష మైనారిటీ పాఠశాల ఆవాస ప్రాంతంలో "నేను బడికి పోతా" భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉర్దూ డిఐ కాజా మొహిద్దీన్ పాల్గొని మాట్లాడుతూ "పిల్లలు ఉండాల్సింది బడిలో - పనిలో కాదు" అనే నినాదంతో 2024 -25 విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ (ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు) పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఇతర ఉపాధ్యాయులకు సూచించారు. బిజిబిఐ ఎంఇఓ శంకరుకుమార్ మాట్లాడుతూ గిరిజన కాలనీలో డ్రాప్అవుట్ పిల్లలు ఎక్కువగా గిరిజన కాలనీలో ఉంటారని వారి కోసం మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని వారిని సమీప పాఠశాలల్లో, డ్రాప్ అవుట్ గిరిజన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎ.ఎల్.ఎస్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకోకుండా చట్టరీత్యా నేరమని అలా చేసిన యజమానులకు చట్టపరమైన శిక్షలు విధిస్తారని తెలియజేశారు. ఎంఇఓ-2 చలపతి, ఆయా ఆవాస ప్రాంతాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఐఇఆర్టిలు, సీఆర్పీలు, గిరిజన కాలనీ పెద్దలు పుర్రప్రజలు, విద్యార్థులు చేతబూని, విద్యపై అవగాహన స్లోగన్స్తో ర్యాలీ నిర్వహించారు.

రామతీర్థం బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమై జూలై 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లాలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలు తిలకిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నారు. 26న అంకురార్పణతో ప్రారంభమై ఈ ఉత్సవాలు జూలై 6న జరిగే ధ్వజావరోహణతో ముగుస్తాయి. 27న ధ్వజారోహణ 28న సింహ వాహనం 29న హంస వాహనం 30న పులి వాహనం 1వ తేదీ రావణసేవ 2వ తేదీ నంది వాహన సేవ మూడో తేదీ రథోత్సవం నాలుగో తేదీ కళ్యాణం గజవాహన సేవ ఐదవ తేదీవాది ఆదే సముద్ర స్నానం తెప్పోత్సవం పాలుపడే ఉత్సవం అశ్వ వాహన సేవ ఆరు నా ధ్వజావరోహణం ఏకాంత సేవ నిర్వహిస్తారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

మొక్కులు తీర్చుకున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆనం రామనారాయణ రెడ్డి జిల్లాకు విచ్చేయడంతో మండలంలోని పాడేరు గ్రామంలో సర్పంచ్ గుమ్మా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ స్వర్ణ రాంప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. పాడేరు పంచాయతీలోని మజరా గ్రామమైన భోగల వారి కండ్రిక గ్రామంలో గంగారపు రమణారెడ్డి, భోయిన్న హజరత్రెడ్డి, వి.బ్రహ్మరెడ్డి, ఎ.పెంచల రెడ్డి, పాడేరు బిజెపి నాయకులు లాలి వెంకటయ్య, లాలి శ్రీనివాసులు, చీడ్లవారి కండ్రిక గ్రామానికి చెందిన ఉడత రమణయ్య సానా శ్రీనివాసులు, సిద్ధరెడ్డి పెంచల నరసింహులు, పంచాయతీ యువ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు మాట్లాడుతూ గతంలో ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా గెలిచి రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసి ఈ ఆత్మకూరు నియోజకవర్గానికి ఎనలేని కృషి చేయడంలో ఆయన పాత్ర చాలా గొప్పదన్నారు. ఆత్మకూరు శాసన సభ్యులుగా తెలుగుదేశం పార్టీ నుంచి 101 జెండాలతో మొక్కులు తీర్చుకుంటామని అనుకున్న నేపథ్యంలో అఖండ మెజార్టీతో ఆనం రామనారాయణ రెడ్డి గెలుపొందడంతో ఆ మొక్కులు ఈరోజు తీర్చుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి నియమితులు కావడంతో మరింత సంతోషంతో కూటమి పార్టీ కార్యకర్తలందరూ ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు : దోమల వ్యాప్తి ద్వారా ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని వాటిని విద్యార్థి దశ నుంచి నివారణపై సిడిపిఒ జ్యోతి గిరిజనులకు అవగాహన కల్పించారు. మండలంలోని గంగవరం 10లోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సిడిపిఒ జ్యోతి మలేరియా పరిసరాల పరిశుభ్రత హ్యాండ్ వాష్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ నిర్మల, అంగన్వాడీ కార్యకర్త రోజా, స్థానిక గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల మాదకద్రవ్యాల నివారణపై ర్యాలీ

ఆత్మకూరులో..

ఇందుకూరుపేటలో..

కావలిలో..

ఉదయగిరిలో...

కందుకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోని పోలీసుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు ఆధ్వర్యంలో ఎస్ఐ ముత్యాలరావు, సెబ్ ఎస్ఐ కిరణ్కుమార్ వారి సిబ్బంది, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాలల నుండి సోమశిల రోడ్డు సెంటర్, బిఎస్ఆర్ సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహించి, అక్కడే మానవహారం చేపట్టారు. డ్రగ్స్ వద్దు... జీవితమే ముద్దు.. వంటి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్తో యువత జీవితాలు నాశనం చేసుకో వద్దని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియో గించినా, విక్రయించినా వారిపై క్రిమినల్ కేసు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మాదక ద్రవ్యాలతో ముప్పు పొంచి ఉందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐ వై.శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని ఇందుకూరు పేట ఎంకెఆర్ ఉన్నత పాటశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల వైపు మరలకుండా తమ లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు. మాదక ద్రవ్యాల వాడుకతో జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలు రవాణా చేసినా.. క్రయ విక్రయాలు జరిపినా.. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఇబి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్పెషల్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్.ఇ.బి.) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వద్దు.. జీవితమే ముద్దు.. అనే కార్యక్రమంలో యువతకు అవగాహన కల్పిస్తూ, కావలి డిఎస్పి ఎం.వెంకటరమణ వన్ టౌన్ సిఐ ఎం.రాజేష్, కొండవీటి శ్రీనివాసులు, వారి సిబ్బందితో బుధవారం కావలి పట్టణంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసైతే,వారి జీవితాలు ఎలా తయారవుతాయో తెలియజేశారు. ప్రపంచ మత్తు పదార్థాల దినోత్సవం పురస్కరించు కొని స్థానిక డిఎస్పి కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జిసెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : డ్రగ్స్ వద్దు.. జీవితమే ముద్దు.. అనే నినాదంతో విద్యార్థులతో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రయివేటు జూనియర్ కళాశాలల విద్యార్థులతో మాదకద్రవ్యాల చెడు ప్రభావాలపై నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ బస్టాండ్లో మానవహారం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. ర్యాలీలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డితో పాటు అన్ని కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : అంతర్జాతీయ డ్రగ్స్ అబ్యూజ్ డే సందర్భంగా కందుకూరు న్యాయవాదుల ఆధ్వర్యంలో పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫర్డ్ కాలేజీలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి పూర్ణిమ దేవి పాల్గొని విద్యార్థులకి డ్రగ్స్, మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలను, వాటికి అలవాటు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయ వాదులు, బిఆర్ అక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పజాశక్తి-కందుకూరు : అంతర్జాతీయ మాదకద్రవ్య దినోత్సవం సందర్భంగా బుధవారం కందుకూరు పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాండిడేట్స్, విద్యార్థిని, విద్యార్థులు కళాశాల నుంచి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు యువతలో మాదక ద్రవ్యాల వలన కలుగు నష్టాల గురించి చైతన్యం తీసుకురావడానికి స్లొగన్స్తో ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కళాశాల ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. బి నరేంద్రబాబు, అకాడమిక్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసులు, ఎన్సిసి, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో కందుకూరు డిఎస్పి ఏ. శ్రీనివాసరావు, పట్టణ సిఐ నఫీజ్ బాషా, పట్టణ రూరల్ ఎస్ఐలు ఆనంద్ భాస్కర్, నరేష్ తదితరులు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాకారం లక్ష్యంగా యువతకు బుధవారం అవగహన సదస్సు నిర్వహించారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీస్ శాఖ వారికి సహాయ సహకారాలను తమ కర్తవ్యంగా భావించి అందిస్తామన్నారు. కందుకూరు పోలీసు శాఖ వారి తోపాటు కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అకడమిక్ ఇన్ఛార్జ్ మీరావలి, కళాశాల అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్పేట
మండల టిడిపి నాయకులు బుధవారం మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని కలిశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జూన్ 26 రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా భాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరులోని మంత్రి నివాసం ఎఎస్పేట మండల టిడిపి నేతలు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఘనంగా సన్మానించి స్వీట్లు అందజేశారు. కార్యకర్తలు నేతలు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అబ్బూరు రమేష్ నాయుడు, మండల సీనియర్ నాయకులు నంది వివేకనందరెడ్డి, ఏలూరు మాల్యాద్రి నాయుడు, పులిమి సుధాకర్ రెడ్డి, పైడి శ్రీనివాసులు నాయుడు, పెదబ్బిపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, సిబివరం సర్పంచ్ మాదాల లక్ష్మీనరసయ్య, దామెర అనిల్, కైపు వెంకటరమణారెడ్డి, మాదాల మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు గ్రామంలో బెజవాడ హేమలత (68) బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందగా ఆమె నేత్రాలను మన సేవాసంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్కు దానం చేశారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నేత్రాలను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు సేకరించారు.

'కిలారి' సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-కోవూరు
గ్రంథాలయాల బలోపేతంలో అసామాన్య కృషి సల్పిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు చేసిన సేవలు మరువ లేనివని శాఖా గ్రంథాలయ అధికారిణి కె.మంజులత అన్నారు. ఆయన ఆకస్మిక మృతి సందర్భంగా బుధవారం బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిష్కలంకులు, సౌమ్యులైన కిలారి వెంకటస్వామి నాయుడు ఆకస్మిక మృతి తీరని లోటన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడంలోనూ, వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతం చేయడంలో ఆయన తనదైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్కుమార్, గ్రంథపాలకులు, విద్యార్థులున్నారు.

ప్రభుత్వ బడిని రక్షించుకుందాం..

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి
ప్రభుత్వ బడిని రక్షించుకుందాం.. పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం.. అనే కార్యక్రమం కరపత్రాలను యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి మీనిగా ఫణిరాజు, జిల్లా కౌన్సిలర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బడి అంటే చుట్టూ ఉన్న సమాజం అని, అమ్మ ప్రేమ నాన్న భరోసా కలగలసిన ఆటపాటల చదువుల ఒడి ప్రభుత్వ బడి అని తెలిపారు. ప్రభుత్వ బడిలో నైతిక విలువలు, చదువు, సంస్కారం, దేశభక్తి, సమానత్వ భావనలు ఏర్పడేలా విద్యాబుద్ధులు నేర్పించబడతాయని అటువంటి బడిని ఉపాధ్యాయులు కాపాడుకొని సమాజాభివృద్ధికి అంకితం కావాలని పిలుపు నిచ్చారు. బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, ప్రభుత్వ బడిలోని సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ఊరి బడిని ఉన్నతమైన స్థితికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనే కాక ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలోనూ, సామాజిక సేవా దృక్పథం లోనూ, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు దుర్గా ప్రసాద్, రామకృష్ణ, పద్మనాభరెడ్డి, చెన్నకృష్ణయ్య, ఖాదర్ భాషా, రవి, సారథి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల అభివృద్ధికి 'బడుగు' కృషి

బడుగు శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఉపాధ్యాయుడు బడుగు శ్రీనివాసులు పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం ఆలోచించే వారు అని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి నజీర్బాషా పేర్కొన్నారు. బుధవారం బాలికోన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ నజీర్బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా బడుగు శ్రీనివాసులు గత 35 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి విశిష్ట సేవలు గుర్తించి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, బడి మానివేసిన పిల్లలను పాఠశాలలో చేర్చడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ మాట్లాడుతూ పాఠశాల ఒక దేవాలయం లాంటిది అని ఇక్కడ నుండి విద్యార్థులకు పునాది లాంటిదని ఇక్కడ క్రమశిక్షణగా విద్యార్థులు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. పలువురు ఉపాధ్యాయినులు మాట్లాడుతూ బడుగు శ్రీనివాసులు ఆయన బోధించే సోషల్ సబ్జెక్టులో ఎక్కువమంది మంచి మార్పులతో పాస్ కావాలని సంకల్పంతో వారిని పలువురు కొనియాడారు. ఎక్కడ పోటీ పరీక్షలు ఉన్నా అక్కడికి వారిని తీసుకువెళ్లి పరీక్షలు రాయించేవారని, ఆ విధంగా విద్యార్థులను ఇచ్చేవారని కొనియాడారు. ఆయన సెలవుల్లో ఉన్నా కూడా అప్పుడప్పుడు విద్యార్థులు ఏం చేస్తున్నారని చూసి వెళ్లేవారని, అలా విద్యార్థులపై తపించే వ్యక్తి బడుగు శ్రీనివాసులు అని ప్రశంసలు కురిపించారు. అనంతరం బడుగు శ్రీనివాసులు అన్నపూర్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. యుటిఎఫ్, ఎపిటిఎఫ్, సిపిఎం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు జనార్ధన్రెడ్డి, చౌదరి, ఇందిరమ్మ, బడుగు గీర్వాణి, శ్రీ చందన, ఆరుముల్ల విగ్నేశ్వరవిహారి, అన్నం వంశీకృష్ణ తదితరులున్నారు.

మంత్రి 'ఆనం'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని బ్రాహ్మణపల్లి టిడిపి నాయకులు బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి, రాజాల రామకృష్ణా రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, అనంతశెట్టి ఏడుకొండలు నెల్లూరు లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి ఆపద్బాంధవు సేవ ట్రస్ట్ చైర్మన్ దామా మధుసూదన్ రావు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మద్దెల రాజశేఖర్ జ్ఞాపకార్థంగా వారి భార్య లక్ష్మి బుధవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి చికెన్ బిర్యాని ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాషా, వంటేరు మస్తానయ్య పాల్గొని మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలోని వారితో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి రావు, భవానీ, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు ముమ్మరం



ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణంలో మలేరియా డెంగీ వ్యాప్తి చెందునని కావలి పట్టణంలోని పలు ప్రాంతాలలో బుధవారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. ముళ్ల చెట్లను, వ్యర్థాలను, జెసిబి సాయంతో క్లియర్ చేయించామని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి
లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శోభ ఆదేశాల మేరకు బుధ వారం రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన - న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కావలి అడిషనల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృధుల ముఖ్య అతిథిగా హాజరై, అక్కడ ఉన్న స్టూడెంట్స్కు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండా లని, మంచిగా మెలగాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సునీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైపాడు బీచ్లో భద్రత చర్యలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు మండలం లోని మైపాడు సముద్ర తీరంలో పర్యా టకుల రక్షణకు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఇందుకూరుపేట ఎస్ఐ వీరేంద్ర బాబు పేర్కొన్నారు. యాత్రికుల రక్షణకు గస్తీ ఏర్పా టు చేస్తామన్నారు. మెరైన్ పోలీసులతో కలిసి పర్యాటకుల భద్రత కల్పించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ఇటీవల కాలంలో మైపాడు సముద్ర తీరంలో వరుస సంఘటనలను మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తద్వారా సందర్శకుల రక్షణతో పాటు మహిళల రక్షణ ఈవ్టీజింగ్ వాటిని అరికట్టవచ్చన్నారు.

కొబ్బరి బొండాల వ్యాపారులతో కమిషనర్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి పుర పాలక సంఘ పరిధిలోని కొబ్బరి బొండాల అమ్మ కపు వ్యాపారుల తో బుధవారం కావలి పురపాలక సంఘ కమిషనరు ఛాంబర్లో కమిషనర్ జి.శ్రావణ్కుమార్ సమావేశం నిర్వహించారు. డెంగీ వ్యాధి వ్యాప్తిని నిర్మూలించ డానికి అందరు కొబ్బరి బొండాల వ్యాపారస్తులు వారి వద్ద తాగి పడేసిన కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా కొబ్బరి బొండాలను నాలుగు ముక్కలుగా చేసి, పురపాలక సంఘ చెత్తను సేకరించు ట్రాక్టర్కు అందజేయాలని ఆదేశించారు.

పట్టు వస్త్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : శ్రీ వెంగమాంబ కళ్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అందజేశారు. దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ వెంగమాంబ గురవయ్య స్వామి కళ్యాణం కమనీయంగా సాగింది. ఈ కళ్యాణానికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కాకర్ల సునీల్ కాకర్ల సురేఖ దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ముందుగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్కు ఆలయ పధాన అర్చకులు భద్రయ్య పాలకమండలి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వెంగమాంబ గురవయ్య స్వాములను ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కళ్యాణంలో ఆలయ ధర్మకర్త తుమ్మల వెంకట సురేష్ బాబు ధర్మకర్త మండలి పచ్చవ కరుణాకర్ నాయుడు, పచ్చవ వెంకయ్య, పచ్చవ వెంకటేశ్వర్లు, వేమూరి ముసలయ్య, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి దంపతులు కాకర్ల సుబ్బానాయుడు మస్తానమ్మ దంపతులు కాకర్ల వెంకట్ రుక్మిణి దంపతులు మాలేపాటి చైతన్య పద్మజ దంపతులు కార్యనిర్వహణ అధికారి ఉషాశ్రీ వేమూరి పచ్చవ వంశస్థులు భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, JAIN HEENA SUKHANLAL, W/o AKSHAY KUMAR JAIN (Old Name) Bearing Passport No.R7210594, resident of D.No.14-215, Flat No.403,R S Imperel Apartment, Anam Vari Street,Kapu Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **JAIN HEENA SUKANLAL W/o BHOORMAL AKSHAY KUMAR JAIN** (New Name)

CHANGE OF NAME

I, DILIP KUMAR RAHUL JAIN (Old Name) bearing Passport No.L9310367 resident of D.No.14-289, Kapu Street, Near D.P. Gold, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **RAHUL JAIN S/o DILIP KUMAR JAIN** (New Name)

డిప్లొమా సర్టిఫికేట్ పోయినది

సయ్యద్ ఎలియాజ్, తండ్రి **సయ్యద్ షాహుల్,** చిరునామా: 20/886, బలుషాపేట్, మూలాపేట్, నెల్లూరు -524003, ఆంధ్రప్రదేశ్ అను నాకు సంబంధించిన శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నార్త్రాజుపాళెం, నెల్లూరు. శాఖ: ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా సం॥ **2017 To 2020** కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికేట్ నెం. **AP200417684** ను జెరాక్స్ తీసుకొను నిమిత్తం **తే25-06-2024** దిన నా నివాసం నుండి మూలపేటలోని అలంకార్ సెంటర్లో ఉన్న జెరాక్స్ షాపుకు పోవుచుండగా మార్గమధ్యములో పోయినది. పై తెలిపిన ఒరిజినల్ సర్టిఫికేట్ ఎవ్వరికైనా దొరికినయెడల పై తెలిపిన చిరునామాకు తెలియజేయ వలసినదిగా కోరడమైనది.

సయ్యద్ ఎలియాజ్
సెల్ : **9059413188**

Before The VI Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 287 / 2023

1. Adireddy Padmavathi
and 2 others - Claimants
Versus
1. **Ganta Suresh**
and another - Respondents

Notice

To,
R1. Ganta Suresh, S/o Sundhara Rami Reddy, R/o Door No.296, Settygunta Road, S.H.Pet, Nellore City, SPSR Nellore District. Owner cum Driver of the Goods Carriage Lorry bearing No.AP-TF-3499.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే18-07-2024ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి.కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The VI Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 267 / 2023

1. Vannaji Gowramma
and another - Claimants
Versus
1. **N.Srinivasulu**
and another - Respondents

Notice

To,
R1. N.Srinivasulu,
S/o Chinnaiah, R/o 24-2/1269, Ram Nagar, Dargamitta, Nellore. Driver of the APSRTC Bus bearing No.AP-28-Z-3820.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లో మీకు నోటీసు నిమిత్తం **తే26-07-2024ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.రమేష్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF NAME

I, AKSHAY KUMAR JAIN, S/o PUSHPARAJ BHOORMAL JAIN (Old Name), resident of D.No.14-215, Flat No.403, R.S.Imperel Apartment, Near Anam Vari Street, Kapu Street, Nellore,SPSR Nellore Dt.(A.P), do hereby change my name as **BHOORMAL AKSHAY KUMAR JAIN** S/o PUSHPARAJ BHOORMAL JAIN (New Name)

CHANGE OF NAME

I, HEENA JAIN (Old Name) resident of D.No.14-215, Flat No.403, R.S.Imperel Apartment, Anam Vari Street, Kapu Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **JAIN HEENA SUKANLAL** W/o BHOORMAL AKSHAY KUMAR JAIN (New Name)